

ఎన్‌సిసి సర్టిఫికేషన్‌లో నూరు శాతం ఉత్తీర్ణత

ప్రజాశక్తి-కందుకూరు : ప్రకాశం ఇంజినీరింగ్ కాలేజీలో జాతీయ కేడెట్ కార్ప్స్ (ఎన్‌సిసి) విభాగం ఆధ్వర్యంలో బి సర్టిఫికేట్ పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. 34ఆంధ్ర బెటాలియన్ (ఒంగోలు) నుండి సుబేదార్ ఇంద్రజిత్,హవల్దార్ సుధీర్ కుమార్ చేతులమీదుగా ఎన్‌సిసి విద్యార్థులు సర్టిఫికెట్లు అందుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. సిహెచ్ రవికుమార్ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ ఏడాది మొత్తం 30 మంది కేడెట్లు బి సర్టిఫికేట్‌ను నూరు శాతం ఉత్తీర్ణతతో విజయవంతంగా పొందడం గర్వకారణంగా నిలిచిందన్నారు. ప్రిన్సిపాల్ రవికుమార్ మాట్లాడుతూ ఎన్‌సిసి అనేది విద్యార్థులకు జీవిత నైపుణ్యాలను నేర్పే అద్భుతమైన వేదిక. బి సర్టిఫికేట్ కేవలం డాక్యుమెంట్ కాదు ఇది వారి ప్రగతి మార్గాన్ని నిర్దేశించే ఓ గుర్తింపు అని తెలిపారు. కాలేజీ సెక్రటరీ, కరస్పాండెంట్ డాక్టర్ కంచర్ల విజయ శ్రీనివాస్ మాట్లాడుతూ 30 మంది కేడెట్లు తమ శ్రమ, నిబద్ధతతో ఈ అర్హతను పొందడం ఆనందకరమన్నారు. విద్యార్థులకు, సంబంధిత అధ్యాపకులకు, సహాయక ఎన్సిసి సిబ్బంది వి రవీంద్రకు అభినందనలు తెలిపారు

కాంట్రాక్టర్ల జేబులు నింపడం కోసం

కార్మికులను బానిసలుగా మార్చడం తగదు

కార్మికులందరిని పర్మినెంట్ చేయాలి -సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు

ప్రజాశక్తి -నెల్లూరు

మున్సిపల్ కార్మికులు అడుగుతున్నది న్యాయమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం జీఓలు అమలు చేయాలని మమ్మలు చేయాల్సి రావడం విచారకరమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు పేర్కొన్నారు. మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం వారు చేస్తున్న పోరాటంలో భాగంగా స్థానిక గాంధీ బొమ్మ సెంటర్ వద్ద మున్సిపల్ కార్మికులను కలిసి వారికి మద్ద తును తెలియజేశారు. కార్మికుల ఐక్యంగా పోరాడితే విజయం తప్పక సాధించి తీరుతారని, అంతిమ విజయం కార్మికులదేనని తెలిపారు. మున్సిపల్ కార్మికుల పోరాటానికి సిపిఎం ఎల్లవేళల అండగా ఉంటుందని కార్మికులకు భరోసానిచ్చారు. అనంతరం గాంధీ బొమ్మ సెంటర్ నుంచి ఏసీ సుబ్బారెడ్డి విగ్రహం సెంటర్, నర్తకి సెంటర్, పుచ్చలపల్లి సుందరయ్య విగ్రహం మీదుగా గాంధీ బొమ్మ సెంటర్ వరకు ర్యాలీ కొనసాగించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు, జిల్లా కార్య దర్శి మూలం రమేష్ కార్మికు లనుద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏడు రోజుల నుంచి కార్మికులు విధులు బహిష్కరించి తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించమని వీధుల్లో తమ నిరసనను తెలియ జేస్తూ తిరుగుతుంటే పురపా లక శాఖ మంత్రి నారాయణ ఉత్సవాలలో పాల్గొనడం విచారకరమన్నారు. కార్మికులతో చర్చించి సమస్య లు పరిష్కరించ చేయడం సమయం కేటాయించకపోవ డం మంచి పద్ధతి కాదని విమర్శించారు. జీఓ నెంబర్ 36 ప్రకారం ఇంజినీరింగ్ విభాగం కార్మికుల జీతాలు పెంచాలని, మున్సిపల్ కార్మికులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనేక సంవత్సరాలుగా వాకిలి చేయించుకొని 60 సంవత్సరాలు నిండాయని నెపంతో ఒక్క రూపాయి కూడా రిటైర్ మెంట్ బెనిఫిట్ ఇవ్వకుండా నిర్దాక్షిణ్యంగా విధులలో నుండి నిలిపివేయడం చట్ట వ్యతిరేకమని అన్నారు. కార్మికులకు గ్రాట్యూటీ,పెన్షన్, వారసులకు ఉద్యోగాలు తదితర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. గతంలో 279 జీఓ ప్రకారం కార్మికుల పనులను కాంట్రాక్టర్లకు ఇచ్చేందుకు సిద్ధమైనప్పుడు కార్మికులు ఐక్యంగా నిలబడి వాటిని ఎదుర్కొని ఆపారన్నారు. మరలా వాటిని తీసుకొచ్చి టెండర్లు పిలవడం మంచి పద్ధతి కాదని, తక్షణమే టెండర్లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్టర్ల కింద బానిసలుగా కార్మికులను మార్చే ప్రయత్నాన్ని ఆపాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం కార్మికులు చేసే పోరాటంలో సిపిఎం నాయకత్వం ప్రత్యక్షంగా, పరోక్షంగా అన్ని పక్షాలను ఐక్యం చేసే కార్యక్రమాలు అన్నిటిలో పూర్తి మద్దతు, అండ ఇస్తుందని మున్సిపల్ కార్మికులకు భరోసానిచ్చారు. మద్దతు అందించిన రాష్ట్ర కార్యదర్శికి మున్సిపల్ కార్మికుల ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు, నగర కార్యదర్శి కత్తి శ్రీనివాసులు, రూరల్ కార్యదర్శి కొండ ప్రసాద్, సిఐటియు నగర కార్యదర్శి జి నాగేశ్వరరావు, నగర నాయకులు పి సూర్యనారాయణ, కాయం శ్రీనివాసులు, ఉత్తమారి శ్రీనివా సులు, రూరల్ నాయకులు సుధాకర్ శివాజీ, మున్సిపల్ వర్కర్ సీనియర్ నాయకులు శ్రీనివాసులు, లోకేష్,మనోజ్, శివ,వందల శ్రీనివాసు లు, రాంబాబు, కిరణ్, సుజాతమ్మ,దేశ మూర్తి, కామా క్షమ్మ,చంద్రమ్మ, వజ్రమ్మ, కొండమ్మ,సలోమి పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న కార్మికులు

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు

ఎంఎల్ఎ 'ఇంటూరి'కి స్వాగతం

ప్రజాశక్తి - లింగసముద్రం : మండలంలోని పెద్దపవ నిలో జరుగుతున్న పోలేరమ్మ తల్లి తిరునాళ్ల సందర్భంగా శనివారం కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పోలేరమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత తిరునాళ్ల సందర్భంగా గ్రామానికి వస్తున్న నాగేశ్వరరావుకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు.అనంతరం పోలేరమ్మ తల్లి గుడి నుంచి మాజీ ఎంపిపి గూడూరి కల్పనా రంగనాథ్ ఇంటికి వెళ్లారు .అక్కడ ఏర్పాటుచేసిన అల్పాహార విందు కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల టిడిపి అధ్యక్షులు పూరిమిట్ల గురునాథం, మాజీ ఎంపీపీ గూడూరి కల్పనా రంగనాథ్, పెద్దపవని గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షులు గొర్రెపాటి సాంబయ్య, టిడిపి నాయకులు సయ్యద్ నాయబ్ రసూల్,షేక్ రఫీ,జనసేన నాయకులు మలిశెట్టి నాగేశ్వరరావు, మలిశెట్టి మనోహర్ ఉన్నారు.

పారిశుధ్య కార్మికులను సన్మానించడం సంతోషం : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు : స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో భాగంగా పారిశుధ్య కార్మికులను గౌరవించి సన్మానించడం సంతోషదాయకమని కలెక్టర్ ఒ. ఆనంద్ తెలిపారు. ప్రతి నెలా మూడో శనివారం జరిపే స్వచ్ఛాంధ్ర దివస్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని పంచాయతీలు, మున్సిపల్ కేంద్రాల్లో పనిచేసే 25 మంది పారిశుధ్య కార్మికులతో కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా సమావేశమై, వారి సాధకభాదలు తెలుసుకుని వారిని సగౌరవంగా సన్మానించారు. కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలంతా నిద్ర లేవకముందే పారిశుధ్య కార్మికుని భాధ్యతలు మొదలవు తాయన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే మొదటి వ్యక్తి పారిశుధ్య కార్మికుడేనని అన్నారు. గత ఆరు నెలలుగా మూడో శనివారం స్వచ్ఛాంధ్ర కార్యక్రమాల నిర్వహణలో ప్రధాన భూమిక పారిశుధ్య కార్మికులదేనన్నారు. అనేక వ్యాధులకు మూల కారణమైన సైడు కాలువల చెత్తను ఎప్పటికప్పుడు తొలగించే కార్మికుల సేవలు వెలకట్టలేనివన్నారు. అందుకనే వారితో సమావేశమై, వారిని సన్మానిం చడం సముచితమని భావించి కార్యక్రమం ఏర్పాటు చేశామన్నారు. పారిశుధ్య కార్మికులకు విరివిగా బ్యాంకు రుణాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు. గ్రామ స్థాయిలో త్రాగు నీటి మరియు పారిశుధ్య సమస్యలపై ప్రజలు ఫిర్యాదు చేయుటకు గాను జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయంలో టోల్ ఫ్రీ నెంబర్ 1800 425 0017 ఏర్పాటు చేసినట్లుగా కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా పారిశుధ్య కార్మికులను శాలువా తో సన్మానించి వారికి అవసరమైన రక్షణ పరికరాల కిట్లను అందజేశారు. స్వర్ణాంధ్ర, స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో తమ వంతు సేవలందించిన స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు గోను చిట్టిబాబు, గులాం షఫీ అహ్మద్, గడ్డం శశి తదితరులను కలెక్టర్ సన్మానించారు.మున్సిపల్ కమిషనర్ నందన్, డి పి ఒ శ్రీధర్ రెడ్డి ఉన్నారు.

పారిశుధ్య కార్మికురాలును సన్మానిస్తున్న కలెక్టర్

బ్యాంకు సేవలు విస్తృతం : సబ్ కలెక్టర్

ప్రజాశక్తి-కందుకూరు : బ్యాంకు అఫ్ బరోడా 118 వ వార్షికోత్సవము సందర్భముగా కందుకూరు బ్యాంకు అఫ్ బరోడా బ్రాంచ్ లో కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిధిగా కందుకూరు సబ్ కలెక్టర్ శ్రీ పూజ హాజరై బ్యాంకు అఫ్ బరోడా వ్యవస్థాపకులు సాయోజరావు గైక్వాడ్ కి ముందుగా పూల మాల వేసి, జ్యోతి ప్రజ్వలన చేసి ఖాతా ధారులను ఉద్దేశించి మాట్లాడుతూ పేద, మధ్యతరగతి, ధనవంతులకు అవసర మాయ్యేవిధముగా బ్యాంకు సేవలు అందించాలని బ్యాంకు అఫ్ బరోడా విదేశాలలో కూడా విస్తరించి సేవలు అందిస్తున్నారు. కావున బ్యాంకు అఫ్ బరోడా సేవలు కందుకూరు, పరిసర ప్రాంతాల వారు వినియోగించు కోవాలని కొనియాడారు. బ్యాంకు అఫ్ బరోడా కందుకూరు బ్రాంచ్ మేనేజర్ సుదర్శి. మధుసూధనరావు మాట్లాడుతూ ఇది మా బ్యాంకు కాదు మన అందరి బ్యాంకు అని దీనిని అభివద్ధి చేసే భాద్యత మన అందరి చేతిలో ఉంది అని బ్యాంకు కు వచ్చే ఖాతాదారులకు నేను మా సిబ్బంది మంచి సర్వీస్ అందిస్తామశ్రీవప్తశ్రీఎస్త్రఅ. బ్యాంకు సిబ్బంది పి. శ్రీనివాసులు, జయంత్ చేతన్, మౌనిక, కీర్తి దేవన్, సంసాద్ భాషా, సురేష్, బొల్లినేని నాగేశ్వరావు, తానికొండ సింహాద్రి, వెంకట శేసయ్య, ఉన్నారు.

మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ శ్రీ పూజిత

మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

స్మార్ట్‌మీటర్ల పేరుతో ప్రజలపై ఆర్థిక భారాలు

సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి-నెల్లూరు : ప్రధాన మంత్రి నరేంద్రమోడీ కి అత్యంత సన్నిహితుడైన ఆదాని ఖజానా నింపేందుకు స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలపై ఆర్థిక భారాలు మోపేందుకు వడివడిగా కూటమి ప్రభుత్వం అడుగులు వేస్తుందని సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ అన్నారు. శనివారం రాష్ట్రంలో ఆదాని కంపెనీకి ఆదాయం వచ్చే దానికోసం గా ఏర్పాటు చేసిన స్మార్ట్ మీటర్లు కి వ్యతిరేకంగా సిపిఎం ఆధ్వర్యంలో 17 డివిజన్ జక్కా వెంకయ్య భవన్ లో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శి మూలం రమేష్ మాట్లాడుతూ ఆదాని ఖజానా నింపే దానికి మోడీ పనిచేస్తున్నారని విమర్శించారు.ఈ స్మార్ట్ మీటర్ల ప్రక్రియ పేద, మధ్యతరగతి కుటుంబాలను అధోగతిపాలు చేస్తుందన్నారు. గత ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి హయాంలో 1750 కోట్లు లంచం ఇచ్చి ఈ రాష్ట్రానికి స్మార్ట్ మీటర్లను తీసుకువచ్చారన్నారు. ఇప్పుడు దాన్ని చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అమలు చేస్తుందని విమర్శించాచరు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్ల నియామకాన్ని ప్రజలందరూ ముక్తకంఠంతో వ్యతిరేకించాలన్నారు. అనంతరం జక్కా వెంకయ్య భవనం నుంచి అపోలో సర్కిల్ వరకు ర్యాలీ చేపట్టారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షుడిగా 17వ డివిజన్ శాఖ కార్యదర్శి ఎస్కె నజీర్, రూరల్ సిపిఎం కార్యదర్శి కొండ ప్రసాద్ రూరల్ కార్యదర్శి వర్గ సభ్యుడు పెంచల నర్సయ్య శ్రామిక మహిళ సంఘం జిల్లా నాయకురాలు దుగ్గిరాల అన్నపూర్ణమ్మ 17 డివిజన్ మహిళా శాఖ కార్యదర్శి మహా లక్ష్మమ్మపాల్గొన్నారు.

బిఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణంలోని బి .ఆర్ ఆక్స్ ఫర్డ్ ఐఐటి అండ్ మెడికల్ అకాడమీ విద్యార్థులు జేఈఈ అడ్వాన్స్ లో జాతీయ స్థాయి లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ముగ్గురు విద్యార్థులు జోసా-2025 కౌన్సిలింగ్ ద్వారా ఐఐటీలలో సీట్లు సాధించారు. ఒక విద్యార్థి నీట్ లో సీట్ సాధించాడు. ఆముదాలపల్లి విష్ణు ప్రియ (ఐఐటీ గౌహతి)షేక్ జబీర్ సుల్తాన్ (ఐఐటి పాట్నా) పాలకీర్తి అశోక్ (ఐఐటి ఖరగ్ పూర్) కాటా వేణు గోపాల్ నీట్ పాట్నాలో సీట్లు సాధించారు. ఆవిద్యార్థులు, ఉపాధ్యాయులను ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు, కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు,బి.నరేంద్ర బాబులు అభినందించారు.

జబీర్ సుల్తాన్ వేణుగోపాల్ విష్ణు ప్రియ అశోక్

బాబు పాలనలో నయవంచన : వైసిపి

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : ప్రస్తుత చంద్రబాబు పాలనలో ప్రజలకు ష్యూరిటీ లేకపోగా ముమ్మాటికీ మోసం గ్యారెంటీ అని మాజీ మంత్రి గోవర్ధన్ రె డ్డి తనయ కాకాణి పూజిత విమ ర్శించారు. శనివారం మండలం నరుకూరులో బాబు ష్యూరిటీ .. మోసం గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వైసిపి మండల కన్వీనర్ ఉప్పల శంకర య్య గౌడ్ అధ్యక్షతన, విజయ డె యిరి రాష్ట్ర మాజీ చైర్మన్ చిల్లకూరు సుధీర్ రెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో పూజిత పాల్గొని మాట్లాడారు.ఎంపిపి ఉప్పల స్వర్ణలత, వైసిపి నాయకులు, టంగుటూరు పద్మనాభం రెడ్డి, తలమంచి సురేంద్ర బాబు, మన్నెం సుబ్రహ్మణ్యం గౌడ్, జెడ్పిటిసి శేషమ్మ, ఎంబేటీ సంధ్యారాణి, వైసీపీ కార్యకర్తలు, నాయకులు మహిళలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కాకాణి పూజిత

ఓపెన్ స్కూల్లో చదువుకోండి

ప్రజాశక్తి-కందుకూరు : ఆంధ్రప్రదేశ్ ఓపెన్ స్కూల్ ఎన్రోల్మెంట్ డ్రైవ్ లో భాగంగా ఓపెన్ స్కూల్ స్టేట్ కోఆర్డినేటర్ పి శ్రీనివాసరావు శనివారం కందుకూరు జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో కాంప్లెక్స్ టీచర్లందరికీ ఓపెన్ స్కూల్ ప్రాధాన్యత ఓపెన్ స్కూల్ లో ఎలా విద్యార్థిని చేర్చాలని ఉపాధ్యాయులకు తెలిపాడు. ఇందులో భాగంగా కందుకూరు మండలం ఎంఈఓ కె సుబ్బారెడ్డి బాయ్స్ హై స్కూల్ విద్యార్థుల తోటి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఓపెన్ స్కూల్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ చిత్తారు వెంకటేశ్వర్లు , ఓపెన్ స్కూల్ స్టేట్ కోఆర్డినేటర్ పి శ్రీనివాసరావు కందుకూరు మండల ఎంఈఓ కె సుబ్బారెడ్డి,పాఠశాల ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయుడు కే రమణయ్య , క్లస్టర్ సెక్రటరీ ధామా కొండప నాయుడు పాల్గొన్నారు.

పరిశ్రమలు, ఉద్యోగాలెక్కడో చూపండి..!

◆కార్పొరేట్ శక్తులకు భూములు కట్టబెడతారా

◆ప్రజలకు మరింత చేరువ కావాలి

◆సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి మూలం రమేష్

ప్రజాశక్తి-నెల్లూరు

ప్రభుత్వం పరిశ్రమలు వస్తున్నాయని... ఉద్యోగాలిచ్చామని..ఉపాధి కల్పించామని చెబుతోందని ఎక్కడ పరిశ్రమలు పెట్టారు. ఎంత మందికి ఉద్యోగాలిచ్చారో చెప్పాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. శనివారం నెల్లూరు నగరంలోని జెట్టి శేషారెడ్డి విజ్ఞాన కేంద్రంలో పార్టీ వర్క్‌షాపులో ఆయన మాట్లాడారు. నెల్లూరు జిల్లాలో 50 వేల ఎకరాల భూమిని కార్పొరేట్ శక్తులకు అప్పగించారన్నారు. ఎన్ని ప్రాంతాల్లో పరిశ్రమలు నెలకొల్పారని, ఎంత మంది నిరుద్యోగులకు ఉపాధి చూపించారు.. ఎంత మందికి పునరావాసం చూపించారని ప్రశ్నించారు. ప్రభుత్వం ఒక శ్వేతపత్రం విడుదల చేసి అప్పుడు అభివృద్ధి గురించి మాట్లాడాలన్నారు. అభివృద్ధి అంటే మానవాభివృద్ధి, పుట్టిన ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా జన్మించి, పుట్టిన తరువాత పోషకాహారం ఉండాలని, ఉద్యోగం, ఉండేందుకు ఒక ఇల్లు ఇలా అన్ని ఉంటే అభివృద్ధి చెందినట్లు అవుతుందన్నారు. నాలుగు రోడ్లు.. రెండు ఫ్లైఓవర్లు వేసుకుంటే అభివృద్ధి చెందినట్లు కాదన్నారు. దేశ సంపదను మరో ప్రాంతానికి తరలించేందుకు ఇవి ఉపయోగపడతాయే కాని ప్రజలు అభివృద్ధి చెందేందుకు దోహద పడవన్నారు. ఇది ప్రజలకు అర్థమయ్యే విధంగా వివరించాల్సిన ఆవశ్యకత కమ్యూనిస్టులపై ఎంతైనా ఉందన్నారు. చంద్రబాబునాయుడు, మోడీ అభివృద్ధి పేరుతో చెబుతున్న వాస్తవపరిస్థితులను ప్రజలకు వివరించాలన్నారు. ,గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలను అన్ని విధాలుగా దోచుకుంటున్నారని, వడ్డీలు, అధికార దర్పం, రియల్ఎస్టేట్ , దళారీ వ్యవస్థ , వ్యవసాయ రంగం, ప్రజలను అనేక రూపాల్లో పెత్తందార్లు అణిచివేతకు గురిచేసు ్నారన్నారు. భూస్వామి వర్గం కార్పొరేట్ సెక్టార్‌తో మరింత విడదీయలేనటువంటి విధంగా బంధం ఏర్పడిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాలైన క్లస్టర్లు, ఇండస్ట్రియల్ కారిడార్స్ ఇటువంటి వాటన్నింటిల్లో భూస్వాములు, కార్పొరేట్ శక్తులు కలిసి ప్రజలను దోపిడీకి గురిచేస్తున్నాయన్నారు. ఈ రెండు ప్రధాన శక్తులు బంధం ఎప్పుడైతే బలపడిందో కమ్యూనిస్టుల శక్తి మరింత పెంచుకోవాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. వ్యక్తిగత జీవితాలతో ప్రజలు బిజిబిజి అయిపోయారని, గ్రామీణ ప్రాంతంలో ప్రతి ఇల్లూ రుణబాధలు ఎదుర్కొంటుందన్నారు. రుణం తీర్చేందుకు పనిచేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ నేపథ్యంలో పనిగంటలు పెంచినా పట్టించుకొనే పరిస్థితి లేదని, పోటీ పడి ఒకరు నాలుగు, ఐదు పనులు చేసేందుకు సైతం వెనకడగు వేయడం లేదన్నారు. ప్రజలకు పార్టీ దగ్గర కాడానికి గుడ్‌మార్నింగ్ సిపిఎం..మాటా మంచి సిపిఎం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల సమస్యలు తెలుసుకొనేందుకు ప్రయత్నాలు చేయాలన్నారు.. స్మార్టు మీటర్లు ఏర్పాటు చేయడం వల్ల కలిగే నష్టాన్ని అందరికీ తెలిసే విధంగా రూపొందించిన కరపత్రాలను, స్టిక్కర్లను ప్రజలకు అందజేయాలన్నారు. సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె. అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి

నెల్లూరులో..

ప్రజాశక్తి - నెల్లూరు కార్పొరేషన్

పర్యావరణ పరిరక్షణ కోసం రాష్ట్ర ప్రభుత్వం నిషేధించిన సింగల్ యూజ్ ప్లాస్టిక్ వస్తువుల స్థానంలో ప్రత్యామ్నాయ వస్తువులను వినియోగించాలని నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ పిలుపునిచ్చారు. "స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర" కార్యక్రమం నిర్వహణలో భాగంగా నెల్లూరు నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో "ఎండింగ్ ప్లాస్టిక్ పొల్యూషన్" అంశంపై కొత్త కాలువ సెంటర్, డీజీపీ కళ్యాణమండపం, వి బి ఎస్ హై స్కూల్ సెంటర్, అన్నమయ్య సర్కిల్, అయ్యప్ప గుడి, డైకాస్ రోడ్ గౌతమ్ రెడ్డి విగ్రహం కూడలి, ఈ.ఎస్.ఆర్.ఎం స్కూల్, మహబూబ్ ఖాన్ పార్క్, నర్తకి సెంటర్, పి.ఎం.ఆర్ స్కూల్, సెయింట్ జోసెఫ్ హాస్పిటల్ సంతపేట రోడ్డు, జనార్ధన్ రెడ్డి కాలనీ నాలుగు రోడ్ల కూడలి ప్రాంతాలలో వివిధ విభాగాల ఉన్నతాధికారుల నేతత్వంలో స్వచ్ఛత కార్యక్రమాలను నిర్వహిం చారు.

నెల్లూరు అర్బన్ : ప్లాస్టిక్ రహిత సమాజాన్ని నిర్మించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్ బి లీలారని పిలుపునిచ్చారు. శనివారం నాడు మూడో శనివారంలో నిర్వహించే "స్వచ్ఛంధ-స్వర్ణాంధ్ర"లో భాగంగా నెల్లూరులో చిల్డ్రన్స్ పార్క్ వద్ద మానవహారం నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు.

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : ప్లాస్టిక్ వాడకం ఆరోగ్యానికి పెను ప్రమాదమని పంచాయతీ కార్యదర్శి ప్రవళిక పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర లో భాగం గా శనివారం మండలంలోని నరు కూరులో ప్లాస్టిక్ అనర్థాలపై ప్రజలకు. ముఖ్యంగా దుకాణాల యజమానులకు అవ గాహన కల్పించారు. స్థానిక నేతలు అన్నం శ్రీని వాసులు, పాకం వెంకయ్య, అరికాటి వెంకటేశ్వర్లు, సమంత్ రెడ్డి, దిలీప్ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రవళిక పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ ప్లాస్టిక్ బ్యాగ్స్ పర్యావరణానికి ప్రమాదమని తెలిపారు. గ్రామస్తులు సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి -గుడ్లూరు : ప్లాస్టిక్ వినియోగం వలన మానవాళికి తీవ్రమైన నష్టం సంభవించే అవకాశం ఉన్నదని ప్లాస్టిక్ సంచులు వినియోగం వెంటనే ఆపివేయాలని గుడ్లూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ మంగారావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం సందర్భంగా ఎంపిడిఒ వై వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో విద్యార్థులు అధికారులు ర్యాలీ నిర్వహించి గుడ్లూరు బస్టాండ్ సెంటర్లో మానవహారం నిర్మించారు.

ప్రజాశక్తి -సైదాపురం : సైదాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర, కార్యక్రమాన్నిడా డాక్టర్లు శ్రావణి, జనార్ధన్, ఆధ్వర్యంలో నిర్వహించారు. వైద్యులు మాట్లాడారు. కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సౌరకాయలశెట్టి, హెల్త్ సూపర్వైజ ర్ పద్మ, శ్రీనివాసులు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కందుకూరు : పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కట్టుబడి ఉండాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పేపర్, జ్యూట్ బ్యాగులను ప్రోత్సహించాలని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. శనివారం ఉదయం కందుకూరు పట్టణం లోని వాసవి కళ్యాణ మండపం వద్ద "స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ప్రజలలో అవగాహన పెంపొందించేందుకు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు స్థానికులకు స్వయంగా జ్యూట్ బ్యాగులను పంపిణీ చేశారు.మున్సిపల్ కమిషనర్ కె. అనూష,కందుకూరు పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు,కందుకూరు పట్టణ మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పందలపాడులో.. కందుకూరు మండలం పందలపాడు గ్రామంలోని గ్రామ సచివాలయం ఇన్‌ఛార్జి సెక్రెటరీ చదలవాడ స్వప్న ఆధ్వర్యంలో గ్రామంలోని ర్యాలీ చేపట్టారు. అనంతరం "ప్లాస్టిక్ వాడకు - ప్రాణాలు తీయకు" అనే నినాదంతో ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే హాజరై మాట్లాడారు.

టిఆర్ఆర్‌లో.. కందుకూరు టి ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం యొక్క స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ వాడకం , నియంత్రణ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. రవి కుమార్ మాట్లాడుతూ ప్లాస్టిక్ ను ఎక్కువగా వాడటం వల్ల ఎదురయ్యే అనేక రకాల ప్రమాదాలను వివరించారు.

టిఆర్ఆర్ జూనియర్ కళాశాలలో.. కందుకూరు టిఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్వర్ణాంధ్ర -స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ప్లాస్టిక్ కాలుష్య నివారణ ముగింపు అనే అంశంపై కళాశాల ప్రిన్సిపాల్ ఎస్కే నాగూర్ వలి మాట్లాడారు.

తోటపల్లిగూడూరులో..

కందుకూరులో బ్యాగులు పంపిణీ చేస్తున్న ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావు

మృతి చెందిన ఆశా వర్కర్ల కుటుంబంలో

ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలి

ప్రజాశక్తి-నెల్లూరు : వైద్య ఆరోగ్యశాఖలో ఆశా వర్కర్లుగా పనిచేస్తూ, 10 నుంచి 15 సంవత్సరాల సర్వీసు ఉన్నప్పటికీ అనారోగ్యంతో మృత్యువాత పడిన వారి కుటుంబంలో అర్హత కలిగిన ఒకరికి ఆశా వర్కర్‌గా ఉద్యోగ అవకాశం కల్పించాలని ఏపి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టరు సుజాతను కలిసిన ఏపి ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి దుగ్గిరాల అన్నపూర్ణమప్తఎ మృతుల వివరాలు అధికారిణికి అందజేస , మృతుల కుటుంబాల పరిస్థితిని వివరించి ఉపాధి అవకాశం కల్పించి ఆదుకోవాలని కోరారు. గట్టుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశాగా పనిచేస్తున్న ఉప్పటూరు కమల కుమారి, కావలి 18వ వార్డు వెంగళరావు నగర్ ప్రాంతంలోని యుపిహెచ్‌సిలో ఆశాగా పనిచేస్తున్న మార్తాటి మహేశ్వరి, బుచ్చి ప్రాంతంలోని యుపిహెచ్‌సిలో ఆశాగా విధులు నిర్వహిస్తున్న తిరువీధుల రమణమ్మ, చామదల సబ్‌సెంటర్‌లో ఆశాగా పనిచేస్తున్న దావులూరు లక్ష్మి మృతి చెందారని , వారి కుటుంబంలో అర్హత కలిగిన ఒకరికి ఆశాగా విధులు నిర్వహించేందుకు అవకాశం కల్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో యూనియన్ కోశాధికారి ఎస్ మధుసూదన, జిల్లా ఉపాధ్యక్షురాలు టి.వసుందర తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

యువకుడు దారుణ హత్య

ప్రజాశక్తి-నెల్లూరు

నగరంలోని భగత్‌సింగ్ కాలనీ సమీపంలోని జగనన్న లే అవుట్ లో ఓ యువకుడు దారుణ హత్యకు గురైయ్యాడు. పోలీసు వివరాల మేరకు హత్యకు గురైన యువకుడు పాత నేరస్థుడు. అఇతనిపై రౌడీషీట్ ఉంది. పేరు వంశీకృష్ణ. శుక్రవారం అర్ధరాత్రి సమయం దాటిన తరువాత ఈ హత్య చోటు చేసుకున్నట్లు పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. నవాబుపేట పోలీసు స్టేషన్ పరిధిలో ఈ వారంలో ఇప్పటికే ఒక హత్య చోటు చేసుకోగా మరలా రెండో హత్య చోటు చేసుకోవడం ప్రజలను తీవ్ర భయాందోళనలకు గురిచేస్తోంది. యువకుడి హత్య సమాచారం తెలుసుకున్న నవాబుపేట పోలీసు స్టేషన్ సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకొని హత్యకు గత కారణాలపై ఆరా తీసి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు. హత్యకు గురైన యువకుడి మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పోలీసులు జిజిహెచ్‌కి తరలించారు.

వాటర్ క్యాన్లు పంపిణీ

ప్రజాశక్తి-కందుకూరు : చేయి చేయి కలుపుదాం ఆపదలో ఉన్న వారిని ఆదుకుందాం అనే నినాదంతో శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ కందుకూరు వారి ఆధ్వర్యంలో సొసైటీ సభ్యులు ,దాతల సహకారంతో కందుకూరు గొల్లవారిపాలెం, విజయనగర్ కాలనీ, కష్ణనగర్ కాలనీ, విక్కిరాల పేట ప్రభుత్వ పాఠశాలలకు కూలింగ్ వాటర్ క్యాన్లను అందజేశారు. గుర్రం అల్లూరయ్య మాట్లాడారు. శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు,ఈ.సీ.మెంబర్ జయవరపు కిషోర్ కుమార్ ఉన్నారు.

'తాటిపర్తి' విమర్శలు సరికాదు : టిడిపి

ప్రజాశక్తి-కందుకూరు : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి , పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య పై ఎర్రగొండపాలెం వైసిపి ఎంఎల్ఎ తాటిపర్తి చంద్రశేఖర్ అనవసరంగా నోరు పారేసుకుంటే చూస్తూ ఊరుకోబోమని నెల్లూరు పార్లమెంటు తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి గోచిపాతల మోషే హెచ్చరించారు. తాటిపర్తి చంద్రశేఖర్ లాగా పదవి కోసం పది పార్టీలు మారే మనస్తత్వం వర్ల రామయ్య కాదని, నీతికి , నిజాయితీకి మారుపేరుగా వర్ల రామయ్య నిలిచారని మోషే గుర్తు చేశారు.

గోచిపాతల మోషే

సుపరిపాలనలో తొలి అడుగు

ప్రజాశక్తి -వలేటివారిపాలెం : టిడిపి ప్రభుత్వం గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలలో భాగంగా ప్రజలకు కాలనీ ద్వారా ఇళ్లు మంజూరు చేసి ఆదుకోవాలని గ్రామస్తులు పలువురు టిడిపి నాయకులకు విజ్ఞప్తి చేశారు. శనివారం మండలంలోని కొండసముద్రంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా టిడిపి నాయకులు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.గ్రామ టిడిపి అధ్యక్షులు ఘట్టమనేని సుబ్బారావు తో పాటు గ్రామ నాయకులు ఏలూరి నితీష్, తూమాటి పేరయ్య, నరసింహారావు, కొమరా చిన్న వెంకటేశ్వర్లు, బండారు ఎల్లయ్య, ఉన్నారు.

క్లస్టర్ సముదాయ సమావేశాలు

ప్రజాశక్తి-ఉదయగిరి : క్లస్టర్ సముదాయ సమావేశాలు విద్యార్థులకు విజ్ఞాన భాండాగారాలుగా తయారవ్వాలని ఉండలని మండల విద్యాశాఖ అధికారి -2 తోట శ్రీనివాసులు ప్రధాన ఉపాధ్యాయులు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం స్థానిక ప్రభుత్వ హై స్కూల్ లో జరుగుతున్న క్లస్టర్ సముదాయ సమావేశంను ఆయన సందర్శించారు. సమావేశంలో క్లస్టర్ సముదాయ చైర్మన్ షేక్ షరీఫ్, జిల్లా ఉన్నత పాఠశాల బిసి ఉర్దూ ప్రధానోపాధ్యాయులు షేక్ నూర్జహాన్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం జిల్లా ప్రజా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో శనివారం ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు టీచర్లకు క్లస్టర్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ఎంఇఒ జయమ్మ హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో జెడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నీరజ, బాలికల పాఠశాల ప్రధాన ఉపాధ్యాయుడు గంగాధర్, బాలుర పాఠశాల బయాలజీ ఉపాధ్యాయుడు శ్రీనివాసులు, పిడి కృష్ణమూర్తి, కుతుబ్, నాగులవరం స్కూల్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, క్లస్టర్‌లోని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సబ్‌జైల్లో న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి-కావలి : చెడు అలవాట్లకు, చెడు స్నేహాలకు దూరంగా మంచి ప్రవర్తనతో నడుకొని సమాజంలో గౌరవంగా జీవించాలని అక్కడ వున్న ఖైదీలకు ముఖ్య అతిథిగా పాల్గొన్న కావలి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి ఎ.గీతా వాణి తెలిపారు. కార్యక్రమంలో జుడిషియల్ ఫస్ట్ క్లాస్ మేజిస్ట్రేట్ జి. విక్రమ్ సిన్హ, లీగల్ ఎయిడ్ మెంబరు ఐ.సాయి ప్రసాద్, పియర్స్ అశోక్, జైలు సూపరింటెండెంట్ దిన సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉదయగిరి వాసికి అరుదైన గౌరవం

ప్రజాశక్తి-ఉదయగిరి : మెట్ట ప్రాంతమైన ఉదయగిరికి చెందిన ఐఎఎస్ రాజ్ కుమార్‌కు తమిళనాడు ప్రభుత్వం ఉన్నత స్థానం కల్పించడంతో అరుదైన గౌరవం దక్కింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూలిక్షేపాటు తమిళనాడు మాడ్యూల్ ఆఫ్ ఎన్విరాన్‌మెంట్ ఫారెస్ట్ అండ్ క్లైమేట్ ఛేంజ్ ప్రమోషన్ ప్రిన్సిపల్ ఆఫ్ ఇండియాకు చైర్మన్‌గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. కేంద్ర మంత్రి భూపేంద్ర యాదవ్ ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకుందని ఈ మేరకు రాజకుమార్ వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ అరుదైన గౌరవం అందుకున్న రాజ్ కుమార్‌కు మెట్టప్రాంత విద్యావంతులు మేధావులు ప్రజాసంఘ వాదులు మిత్రులు శ్రేయోభిలాషులు హర్షం వ్యక్తం చేశారు.

చికెన్ షాప్ ప్రారంభం

ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం వైకుంఠపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన "హ్యాపీ కట్స్ చికెన్" షాప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కావలి ఎంఎల్ఎ కావ్య క్రిష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై నూతనంగా నిర్మించిన చికెన్ షాపును రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. షాపు ఓనర్లను వచ్చిన ఎంఎల్ఎను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో షాప్ యాజమాన్యం వారి కుటుంబ సభ్యులు, వైకుంఠపురం టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

యూరియా సరఫరా

ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలో సాగైన విస్తీర్ణం వరిపంట 5125 ఎకరాలు, వేరుశనగ పంట 270ఎకరాలు, సజ్జ పంట 73 ఎకరాలు, పెసర పంట 10 ఎకరాలు, మినుము పంట 30 ఎకరాలు, మొక్కజొన్న పంట సాగుచేసి ఉన్నారు. ఈ పంటలకు మొదటి దఫాగా 170 మెట్రిక్ టన్నులు సరిపోతుంది. ఇప్పటి వరకు పిఎసిఎస్ ద్వారా 144 మెట్రిక్ టన్నులు శనివారం 11 రైతు సేవా కేంద్రాలకు 198 మెట్రిక్ టన్నులు సరఫరా చేశారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

- సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో ఎంఎల్ఎ ప్రశాంతిరెడ్డి

ప్రజాశక్తి-విడవలూరు : కనీస మౌలిక వసతులకు నోచుకోని గ్రామాలను అభివృద్ధి చేయడమే తన లక్ష్యమని కోవూరు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. సుపరి పాలనలో తొలిఅడుగు కార్యక్రమంలో భాగంగా ఆమె విడవలూరు మండలం దంపూరు, చౌకిచర్ల గ్రామాలలో పర్యటించారు. స్థానిక టిడిపి, కూటమి నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇల్లిల్లూ తిరిగి కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో సాధించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. స్థానిక సమస్యల గురించి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. టిడిడి మండల అధ్యక్షులు ఏటూరి శ్రీహరిరెడ్డి, టిడిపి నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, అడ పాల శ్రీధర్ రెడ్డి, శ్రీదర్ నాయుడు, పూండ్ల అచ్యుత్ రెడ్డి, మురళి, ఓగు నాగేశ్వర రావు, విజయ రాఘవన్, విజయ్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కొడవలూరు : సిఎం చంద్రబాబు నాయుడు పాలనలో పేద కుటుంబాల్లో సుఖ సంతోషాలు కనిపిస్తున్నాయని కోవూరు ఎంఎల్ఎ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. ఆమె శనివారం కొడవలూరు మండలం కమ్మపాలెం చంద్రశేఖరపురం గ్రామాల్లో సపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో టిడిడి మండల అధ్యక్షులు నాపై వెంకటేశ్వర్లు నాయుడు, రాష్ట్ర అధికారి టిడిపి రాష్ట్ర ఆర్గనైజర్ జీ వీ ఎన్ శేఖర్, టిడిపి నాయకులు మంగమూరు శ్రీహరి రెడ్డి, బెల్లం వెంకయ్య నాయుడు, కోటమరెడ్డి అమరేందర్ రెడ్డి, మస్తానయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-సీతారాంపురం : మండల పరిధిలోని సంజీవరెడ్డి నగర్ గ్రామంలో శనివారం టిడిపి బిసిసెల్ యూనిట్ ఇన్‌ఛార్జి తురక వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-మర్రిపాడు : మండల కేంద్రంలో టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు రాటకొండ వెంకటసుబ్బయ్య ఆధ్వర్యంలో సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో శాఖపురం సురేష్, కె ఎస్ ఎస్ సభ్యులు, టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

విడవలూరులో..

కొనసాగుతున్న కార్మికుల సమ్మె

ప్రజాశక్తి-కావలి : పారిశుధ్య కార్మికుల (సిఐటియు) రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా శనివారం మూడోరోజు సమ్మె కొనసాగింది. ఈ సందర్భంగా మున్సిపల్ ఆఫీస్ వద్ద నుండి ప్రదర్శన నిర్వహించారు. బయల్దేరి బిపిఎస్ సెంటర్ నుండి ఉదయగిరి బస్టాండ్ వద్ద నుండి తిరిగి కోర్టు సెంటర్ మీదుగా మున్సిపల్ కార్యాలయం వరకు కార్మికులు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కె.పెంచల నరసయ్య పాల్గొని మాట్లాడుతూ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ కార్మికులు ఇంజనీరింగ్ కార్మికులు నిరవధిక సమ్మె చేస్తున్నారని, ప్రభుత్వం వీరి డిమాండ్లు పరిష్కరించకుండా కాలయాపన చేస్తుందన్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు ఈ సమ్మె జరుగుతుందని రానురాను ఇంకా ఉధృతంగా ఆందోళనలు కొనసాగుతాయని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు పసుపులేటి పెంచలయ్య, వై.కృష్ణమోహన్, జి మధుసూదన్ రావు, యూని యన్ నాయకులు తురక సీనయ్య, బిడదల మహేష్, ఒంగోలు రమేషు, మహిళా నాయకులు పల్లె పాటి అనిత, పరుసు చిన్నమ్మ, అపాటి జ్యోతి, గుంజి నారాయణమ్మ, తిరుపతమ్మ, అలేఖ్య తదితర కార్మికులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కె.పెంచలనర్సయ్య

డాక్యుమెంట్ పోయినది

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా, కందుకూరు మండలం, కంచరగుంట గ్రామ నివాసి **బెల్లం కొండయ్య,** తండ్రి **వెంకయ్య**కు చెందిన ఇంటి స్థలం డాక్యుమెంటు పోయినది. ప్రకాశం జిల్లా, ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న ముక్తినూతలపాడు గ్రామ సర్వే నెం.192 లోని ప్లాట్ నెంబర్ 56, **రిజిస్టర్డ్ సేల్ డీడ్ 137/1986 నెంబరు గల** ఇంటి స్థలం డాక్యుమెంటు జెరాక్స్ కోసం కంచరగుంట నుండి కందుకూరుకు బస్సులో వెళుతుండగా పోయినది. దొరికినవారు ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు
బెల్లం కొండయ్య, తండ్రి **వెంకయ్య,**
కంచరగుంట గ్రామం, కందుకూరు మండలం,
ఎస్‌పిఎస్ఆర్ నెల్లూరు జిల్లా.
సెల్ నెం: **85008 46446**

ఒరిజినల్ సర్టిఫికేట్లు పోయినవి

కృష్ణాజిల్లా, మోపిదేవి మండలం మరియు మోపిదేవి గ్రామ నివాసి **చాట్రగడ్డ దీప్తి,** తండ్రి **అగస్టీన్** కు చెందిన ఒరిజినల్ సర్టిఫికెట్లు పోయినవి. ఓగూరు గ్రామం నుండి కందుకూరు కు బస్సులో వస్తుండగా **D.Ed (Ttc) ఒరిజినల్ సర్టిఫికెట్లు** ఉన్న బ్యాగు పోయినది. ఎంత వెతికినను కనిపించలేదు. దొరికినవారు ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

ఇట్లు
చాట్రగడ్డ దీప్తి, తండ్రి **అగస్టీన్,**
మోపిదేవి గ్రామం మరియు మండలం,
కృష్ణా జిల్లా, సెల్ నెంబర్: **9381333148.**

కావలిలో 2కె వాక్

ప్రజాశక్తి-కావలి

